క్లుప్తంగా

మాజీ మంత్రి పరామర్శ



నజీర్‌ను పరామర్శిస్తున్న మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కల్లూరుకు చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు నజీర్ నాలుగు రోజుల క్రితం గాయపడ్డారు. మంగళవారం అతని ఇంటికి వెళ్లి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పరామర్శించారు. అన్ని విధాలా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, కన్వీనర్ నాదమునిరెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు.

కంటి ఆపరేషన్లకు 37మంది ఎంపిక



కంటి వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్

పుంగనూరు(చౌడేపల్లె): పట్టణంలోని బీఎంఎస్ క్లబ్ ఆవరణలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో 55 మందిని పరీక్షించి 37 మందిని శస్త్ర చికిత్సలకు ఎంపిక చేసినట్లు లయన్స్‌క్లబ్ జిల్లా మేనేజర్ డాక్టర్ శివ తెలిపారు. కార్యక్రమంలో మదనపల్లె కంటి ఆసుపత్రి చైర్మన్ గౌతమ్‌రెడ్డి, నోబుల్ చైర్మన్ అప్పినపల్లె భాస్కరాచారి, జిల్లా హెల్త్ క్యాంపు చైర్మన్ వరదారెడ్డి, డైరెక్టర్ త్రిమూర్తి రెడ్డి, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు బాలసుబ్రహ్మణ్యం, సెక్రటరీ రఘుపతి, కేశవరెడ్డి, మహేంద్రరెడ్డి, అమరావతి సురేష్, మీడియా చైర్మన్ సతీష్‌కుమార్ రాజు, సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవం



ఏబీవీపీ ఆవిర్భావ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏబీవీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ సంఘ నేతలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. కళాశాల నుంచి గుడియాత్తం రోడ్డు వరకు భరతమాత చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. స్థానిక బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎల్ భాస్కర్, మాజీ సైనికోద్యోగుల సంఘ అధ్యక్షులు పయణి, శరవణ, జగన్నాథం, వంశీ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ



శిక్షణకు హాజరైన అధికారులు, ఉద్యోగులు

గుడుపల్లె: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధిపై క్షేత్రస్థాయి అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీఓ రాధాకృష్ణ అన్నారు. మంగళవారం స్థానిక శ్రీశక్తి భవనంలో సచివాలయాల సిబ్బందికి సమగ్ర పురోగతి సూచిక నిర్వహణపై శిక్షణ ఇచ్చారు. గ్రామాల అభివృద్ధికి ప్రత్యేకంగా ప్రణాళికలను రూపొందించి, ఆర్థిక వనరులను సమకూర్చుకుని సాగాలన్నారు. కార్యక్రమంలో పీఆర్ ఏఈ మురళి, ఇంజినీర్లు, కార్యదర్శులు, ఆరోగ్యశాఖ అధికారులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

పుంగనూరులో..

పుంగనూరు (చౌడేపల్లె): పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీల పురోగతి సూచిక వెర్షన్ 2 కార్యక్రమంపై పంచాయతీ కార్యదర్శులు, డిజిటల్ అసిస్టెంట్లకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీఓ లీలామాధవి మంగళవారం తెలిపారు. పంచాయతీలు స్థిరమైన అభివృద్ధిలో పయనించేందుకు తీసుకోవాల్సిన చర్యలను ట్రైనర్లు సందీప్, నరసింహులు శిక్షణ ఇచ్చారు.

అన్నదానానికి రూ.35వేల విరాళం

చౌడేపల్లె: బోయకొండ గంగమ్మ ఆలయంలో నిర్వహిస్తున్న ఉచిత అన్నదానం పథకానికి బెంగళూరుకు చెందిన రామోజీగౌడ, మంజుల దంపతులు రూ.25 వేలు, మదనపల్లెకు చెందిన మాధవరెడ్డి, రాధారాణి దంపతులు రూ.10 వేలు విరాళమిచ్చారు. దాతలకు అమ్మవారి శేషవస్త్రం కప్పి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఒక్కటైన కుటుంబం

పెద్దపంజాణి: గ్రామ సేవా సమితి చొరవతో ఓ కుటుంబం ఒక్కటైన సంఘటన మండలంలోని శంకర్రాయలపేటలో చోటుచేసుకుంది. వివరాలు.. గ్రామానికి చెందిన కళాయి వెంకట్రామయ్య కుమారులు, కుమార్తెల మధ్య కొంత కాలంగా ఆస్తి గొడవలున్నాయి. దీనిపై పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి. అయితే ఈ విషయం గ్రామ సేవా సమితి దృష్టికి రాగా అధ్యక్షులు రామమూర్తి, కార్యదర్శి ధనంజయ, స్థానిక సర్పంచ్ హరినాథ్ వారిని పిలిపించి చట్టాలపై అవగాహన కల్పించారు. అందరికీ సమానంగా ఆస్తులు పంచిపెట్టారు. ఇటీవల జరిగిన లోక్ అదాలత్‌లో కేసులను రాజీ చేసుకున్నారు.

పుంగనూరులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళలర్పిస్తున్న మాజీ ఎంపీ రెడ్డెప్ప తదితరులు



విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేస్తున్న వెంకటేగౌడ, నాయకులు



శాంతిపురంలో నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ భరత్, నాయకులు, కార్యకర్తలు



వైఎస్సార్ సదా స్మరామి

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి పురస్కరించుకుని పుంగనూరు, పలమనేరు, కుప్పం నియోజకవర్గాల వ్యాప్తంగా వేడుకలు నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైఎస్సార్ ప్రజలకు చేసిన సేవలు సదా స్మరణీయమని పలువురు కీర్తించారు.

పులిచెర్ల(కల్లూరు): మండలంలోని కల్లూరులో వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి మాజీ మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే డాక్టర్ పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఆయన రాష్ట్రానికి, ప్రజలకు ఎనలేని సేవలు చేసి అందరి గుండెల్లో చిరస్మరణీయులయ్యారని కీర్తించారు. ఎంపీపీ సురేంద్రనాథరెడ్డి, మండల కన్వీనర్ నాదమునిరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి ముర్వత్ బాషా, రెడ్డీశ్వరరెడ్డి, హేమసుందరరెడ్డి, వల్లివేడు రాజారెడ్డి, వైస్ ఎంపీపీ ఈశ్వరి, ఎంపీటీసీలు రెడ్డి అహమ్మద్, పోకల చంద్ర, మంజుల, నాయకులు విజయభాస్కరెడ్డి, భాస్కరరెడ్డి, సైదుల్లా తదితరులు పాల్గొన్నారు

పుంగనూరులో..

పుంగనూరు(చౌడేపల్లె): పట్టణంలోని ప్రైవేటు బస్టాండులో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘన చిత్తూరు మాజీ ఎంపీ ఎన్.రెడ్డెప్ప నివాళులర్పించారు. వైఎస్ సేవలను కీర్తించారు. ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీంబాషా, మాజీ మున్సిపల్ చైర్మన్ కొండవీటి నాగభూషణం, పీకేఎం ఉడా మాజీ చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, పార్టీ కన్వీనర్ అమరనాథరెడ్డి, బోయకొండ ఆలయ మాజీ చైర్మన్ నాగరాజారెడ్డి, నాయకులు చంద్రారెడ్డి, కొమ్మిరి రమణ, రాజేష్, అమ్ముకుట్టి తదితరులు పాల్గొన్నారు.

రొంపిచెర్లలో..

రొంపిచెర్ల: మండలంలోని చిచ్చిలివారిపల్లెలో ఎంపీపీ చిచ్చిలి పురుషోత్తం రెడ్డి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. జెడ్పీటీసీ రెడ్డీశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ కరీముల్లా, చెంచురెడ్డి, సలీంబాషా, గురు, మహబూబ్‌బాషా, అల్లాబక్ష్, రవీంద్ర, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.



గుడుపల్లె: ఓయస్ కొత్తూరులో..



వి.కోట: కేక్ కట్ చేస్తున్న ఎంపీపీ, నాయకులు



పలమనేరు: ఏఎంసీ వద్ద అన్నదానం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ

రాజన్న పాలన దేశానికే మార్గదర్శకం



కుప్పంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న నాయకులు

కుప్పం రూరల్: కుప్పంలోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ భరత్, నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల కన్వీనర్ హెచ్ఎం.మురుగేష్, నాయకులు వన్నెకుల క్షత్రియ రాష్ట్ర అధ్యక్షులు శీను, మునిరాజు, హఫీజ్, మోహన్ రామ్, విజయ్, రామ్మూర్తి పాల్గొన్నారు. అలాగే, మండలంలోని మల్లానూరు, వెండుగంపల్లె, తంబిగానిపల్లెలో వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి పార్టీ నాయకులు, ప్రజలు, అభిమానులు ఆయనకు నివాళులు అర్పించారు. కొన్ని గ్రామాల్లో వైఎస్సార్ చిత్రపటాలు ఉంచి ప్రజలు తమ అభిమానం చాటుతూ నివాళులు అర్పించారు.

శాంతిపురం: కుప్పం నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఎమ్మెల్సీ భరత్ ఆధ్వర్యంలో స్థానిక వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఆయన మాట్లాడుతూ, సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా రాజన్న సాగించిన పాలన దేశ రాజకీయాలకు మార్గదర్శకంగా నిలిచిందని ప్రస్తుతించారు. మండల పార్టీ కన్వీనర్ బుల్లెట్ దండపాణి, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి, వైస్ ఎంపీపీ పట్టాభి, నాయకులు ఏవీ జయరాం, చంగప్ప, విజయకుమార్, భాస్కర్, చలం, రమేష్, కోదండరెడ్డి, మురుగేష్, రామచంద్ర, మురళీరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రామకుప్పంలో..

స్థానిక వైఎస్ఆర్ సర్కిల్‌లోని వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్సీ భరత్ నివాళి అర్పించి మాట్లాడారు. పార్టీ మండల పార్టీ కన్వీనర్ బాబురెడ్డి, కో-కన్వీనర్ చంద్రారెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు నితిన్‌రెడ్డి, నాయకులు సిద్దప్ప, సుబ్రమణ్యం, నారాయణస్వామి, గణేష్, నారాయణరెడ్డి, రాంబాబు, యశ్వంతరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడుపల్లె: స్థానిక ఆర్టీసీ బస్టాండ్, ఓయస్ కొత్తూరు. సంగనపల్లె, పాగురుపల్లె క్రాస్ వద్ద వైఎస్సార్ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచి, ఆయన సేవలను కీర్తించారు. జెడ్పీటీసీ క్రిష్ణమూర్తి, దేవప్ప నాయుడు, చెన్నరాయన్, సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.

సదుంలో..

సదుం: స్థానిక బస్టాండులో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి పెద్దిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు సోమశేఖర్ రెడ్డి ఘన నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచిపెట్టారు. వైస్ ఎంపీపీ ధనుంజయరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ రెడ్డెప్ప రెడ్డి, తిమ్మారెడ్డి, ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు ప్రకాశ్ రెడ్డి, కో-ఆప్షన్ సభ్యుడు ఇమ్రాన్, భాస్కర్ రెడ్డి, సయ్యద్‌బాషా, చిన్న రమణ, శివారెడ్డి, రమేష్ రెడ్డి, రమేశ్, నారాయణరెడ్డి, కాలేశా, శివ, సర్పంచులు హనుమంతరెడ్డి, జగన్నాథం, ఎంపీటీసీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



రామకుప్పంలో..



పలమనేరు: కొలమాసనపల్లెలో..

చౌడేపల్లెలో..

చౌడేపల్లె: స్థానిక బస్టాండ్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్.దామోదరరాజు, మండల కన్వీనర్ నాగభూషణరెడ్డి నివాళులు అర్పించారు. కొలింపల్లె క్రాస్‌లో సర్పంచ్ సోని ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంస్య విగ్రహానికి, కొండామర్రిలో సర్పంచ్ జయసుధమ్మ, ఆధ్వర్యంలో పాలాభిషేకం చేసి సంబరాలు చేశారు. లద్దిగం, చారాలలోనూ సర్పంచులు వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ రామమూర్తి, వైస్ ఎంపీపీ సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రుక్మిణమ్మ, బోయకొండ మాజీ చైర్మన్ మిద్దింటి శంకర్ నారాయణ, పలువురు నేతలు పాల్గొన్నారు.

జనం గుండెల్లో చిరస్మరణీయులు

పలమనేరు: జననేత వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్మరణీయులుగా ఉన్నారని పలమనేరు మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ అన్నారు. పట్టణంలోని మార్కెట్ కమిటీ వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. అన్నదానం చేసి మాట్లాడారు. పట్టణ కన్వీనర్ హేమంత్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శులు మురళీకృష్ణ, చెంగారెడ్డి, నాయకులు మండీసుధా, ఎస్‌కేఎస్ జాఫర్, రంగన్న, కమాల్, రహీంఖాన్, శ్యామ్, వీరభద్ర, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, పార్టీ అనుబంధ విభాగాలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. అలాగే మధు కళాశాలలో ప్రిన్సిపాల్ క్రిష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ జయంతి నిర్వహించారు. ఇక, మండలంలోని కొలమాసనపల్లెలో ఆ పంచాయతీ నాయకులు కేక్ కట్ చేసి అన్నదానం చేశారు. నక్కపల్లెలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ చేశారు.



మధు విద్యాసంస్థల్లో..

గంగవరంలో నోట్‌బుక్స్ పంపిణీ, అన్నదానం

గంగవరం: స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్ద మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త వెంకటేగౌడ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు వైఎస్సార్ జయంతి నిర్వహించారు. విద్యార్థులకు నోట్‌బుక్స్‌తో పాటు పెన్నులు పంపిణీ చేశారు. అనంతరం అన్నదానం చేశారు.

పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శికి సత్కారం

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా నూతనంగా ఎంపికైన ప్రహ్లదని పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కలిసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. పార్టీ మండల కన్వీనర్ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ వెంకటరమణ, నాయకులు చంద్రప్ప, గిరిరాజారెడ్డి, శ్రీరాములురెడ్డి, చలపతిరెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అప్పినపల్లెలో..

పెద్దపంజాణి: మండలంలోని అప్పినపల్లెలో రాజన్న విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కేక్ కట్ చేసి పంచి పెట్టారు. మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ బాగారెడ్డి, నాయకులు రాజారెడ్డి, సర్పంచ్ ధనంజయ, నాగప్ప తదితరులు పాల్గొన్నారు.

బైరెడ్డిపల్లెలో..

బైరెడ్డిపల్లె: స్థానిక మండల పరిషత్ కార్యాలయం, చప్పిడిపల్లె, తీర్థం గ్రామాల్లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కేక్ కట్ చేసి పంచారు. ఎంపీపీ మొగసాల క్రిష్ణమూర్తి, జెడ్పీటీసీ సభ్యుడు ఆర్.కేశవులు, రాష్ట్ర వైఎస్సార్‌సీపీ కార్యదర్శి బైరెడ్డిపల్లె క్రిష్ణమూర్తి, సంయుక్త కార్యదర్శి దయానందగౌడు, సర్పంచులు వెంకటేష్, రమణారెడ్డి, రవిచంద్ర, నారాయణరెడ్డి, రాజప్ప, ఎంపీటీసీలు, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వి.కోటలో..

వి.కోట: స్థానిక వైఎస్సార్ సర్కిల్‌లో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఎంపీపీ యువరాజు, రాష్ట్ర కార్యదర్శి పీఎన్ నాగరాజు,, వైస్ ఎంపీపీ తమీమ్‌ఖాన్, నాయకులు అమరనాథ్, హరినాథ్, సుధాకర్‌రెడ్డి, పూలనాగ ,రమేష్ బిల్లా, భూపతి తదితరులు పాల్గొన్నారు.



గంగవరం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, నాయకులు



రొంపిచెర్ల: చిచ్చిలివారిపల్లెలో..



సదుం: కేక్ కట్ చేస్తున్న పెద్దిరెడ్డి



చౌడేపల్లె: వైఎస్సార్ కాంస్యవిగ్రహానికి పూలమాల వేసి కేక్ కట్ చేస్తున్న నాయకులు



చౌడేపల్లె: కొలింపల్లె క్రాసులో



బైరెడ్డిపల్లెలో..



పెద్దపంజాణి: అప్పినపల్లెలో..

జగన్ పర్యటనకు జనాలను తరలిస్తే కేసులు







శాంతిపురం : పోలీసుల నుంచి నోటీసులు అందుకుంటున్న పార్టీ మండల కన్వీనర్ దండపాణి, చౌడంపల్లిలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి, నాయినపల్లిలో జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి కృష్ణమూర్తి

రొంపిచెర్ల: బంగారుపాళెంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పర్యటనకు మండలం నుంచి జనాలను తరలిస్తే వారిపై కేసులు నమోదు చేస్తామని కల్లూరు సీఐ సూర్యనారాయణ హెచ్చరించారు. ఆయన మంగళవారం రాత్రి రొంపిచెర్ల పోలీసుస్టేషన్‌లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. మాజీ సీఎం పర్యటనకు రొంపిచెర్ల, పులిచెర్ల, ఐరాల మండలాల నుంచి ప్రత్యేక వాహనాలలో అధిక సంఖ్యలో వెళ్లేందుకు ప్రయత్నాలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. జనాలను వాహనాలలో తరలిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. అలాగే మండలంలో 10 నాయకులకు ముందస్తు నోటీసులు జారీ చేశామన్నారు.

శాంతిపురం: మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బంగారుపాళ్యం పర్యటనలో స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులు పాల్గొనకుండా పోలీసులు ఆంక్షలు విధించారు. మంగళవారం తెల్లవారుజాము నుంచి పార్టీ నాయకులకు ఈ మేరకు నోటీసులు అందించారు. మాజీ సీఎం కార్యక్రమంలో 500 మంది మాత్రమే పాల్గొనేందుకు ఇచ్చిన అనుమతిని కచితంగా పాటించాలని అందులో పేర్కొన్నారు. మధ్యాహ్నం మళ్లీ నాయకులకు ఫోన్లు చేసి బంగారుపాళ్యం వెళ్తే కేసులు తప్పవని హెచ్చరికలు జారీచేశారు. మండలంలో దాదాపు 20 మంది నాయకులకు నోటీసులు, హెచ్చరికలు అందినట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

వైఎస్సార్‌సీపీ నాయకులకు పోలీస్ నోటీసులు

పలమనేరు: నియోజకవర్గంలోని ఆయా మండలాలు, మున్సిపాలిటీలోని వైఎస్సార్‌సీపీ నాయకులకు ఆయా మండలాల పోలీసులు మంగళవారం నోటీసులు జారీ చేశారు. బుధవారం మామిడి రైతులకు మద్దతుగా మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డి బంగారుపాళెం రానున్న నేపథ్యంలో పోలీసులు తీవ్రమైన ఆంక్షలు విధించడం విదితమే. ఇందులో భాగంగానే ముందస్తు నోటీసులను ఇచ్చినట్టు పలమనేరు సీఐ నరసింహరాజు తెలిపారు. ఎవరైనా గుంపులుగా, సమూహాలుగా వెళ్తే చర్యలు తీసుకుంటామన్నారు.

ఏనుగుల బీభత్సం

– టమాట, అరటి తోటలకు నష్టం



ఏనుగులు తొక్కేసిన టమాట పంట

రామకుప్పం (కుప్పం): రామకుప్పం మండలంలో ఏనుగులు బీభత్సం సృష్టించాయి. 89–పెద్దూరు, ననియాల గ్రామ సరిహద్దుల్లోని మోహన్‌బాబు, చంద్రమోహన్‌కు చెందిన టమాట పంటలు, ననియాలలో అరటి తోటను ఏనుగుల గుంపు సోమవారం అర్ధరాత్రి నాశనం చేశాయి. వారం రోజుల నుంచి తమిళనాడు సరిహద్దుల్లోని రామకుప్పం మండలానికి చెందిన గ్రామాల్లో పదికి పైగా ఏనుగులు గుంపు పంటలకు నష్టం కలిగిస్తున్నాయి. వీటి దాడులకు రైతులు హడలిపోతున్నారు.

పులిచెర్ల మండలంలో.

పులిచెర్ల(కల్లూరు): మండలంలో ఏనుగుల దాడులు నిత్యకృత్యమయ్యాయి. మంగళవారం తెల్లవారుజామున పాతపేటలో పంటలపై 16 ఏనుగులు పడ్డాయి. మామిడి, కొబ్బరి చెట్లను విరిచేశాయి. డ్రిప్ పైపులను ధ్వంసం చేశాయి. రమేష్, మునిరాజ, భాస్కర, సుబ్రమణ్యం, రామ్మూర్తికి చెందిన మామిడి, కొబ్బరి చెట్ల తోపాటు డ్రిపులకు నష్టం కలిగించాయి. మూడు రోజులుగా మళ్లీ ఈ ప్రాంతంలోకి ఏనుగులు దాడులు చేస్తుండడంతో రాత్రి పూట పొలాలకు వెళ్లడానికి రైతులు ఆందోళనచెందుతున్నారు.

రెండు బైకులు ఢీ: ముగ్గురికి గాయాలు

చౌడేపల్లె: రెండు మోటార్ సైకిళ్లు ఢీకొనడంతో ముగ్గురికి గాయాలయ్యాయి. మంగళవారం ఈ సంఘటన చౌడేపల్లె-తిరుపతి ప్రధాన రహదారిలోని మంజునాథ్ పెట్రోల్ బంకు వద్ద చోటుచేసుకుంది. స్థానికుల కథనం..పందిళ్లపల్లె పంచాయతీ దేవరగుడిపల్లెకు చెందిన వెంకటరెడ్డి, మాధవరెడ్డి బైక్‌లో చౌడేపల్లె నుంచి స్వగ్రామానికి వెళ్తూ కుడివైపు నున్న పెట్రోల్ బంకులోకి వెళ్తుండగా ఇదే మార్గంలో పీలేరుకు చెందిన రమేష్ బైక్‌లో ఎదురుగా రావడంతో పరస్పరం ఢీకొన్నారు. గాయపడిన వారిని 108లో మదనపల్లెకు తరలించారు.

ఏఎస్ఓగా రామమోహన్

రొంపిచెర్ల: ఏఎస్ఓగా రామమోహన్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏఎస్ఓగా పనిచేస్తున్న రాజేశ్వరి ఉద్యోగ విరమణ చెందడంతో అన్నమ్మయ్య జిల్లా పీలేరు ఏఎస్ఓగా ఉన్న రామమోహన్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

ఏరియా ఆస్పత్రి తనిఖీ

పలమనేరు: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి పలమనేరుకే తలమానికంగా ఉందని పలమనేరు ఆర్డీఓ భవాని అన్నారు. బుధవారం ఆమె ఆస్పత్రిని తనిఖీ చేశారు. వివిధ విభాగాలను పరిశీలించారు. వార్డుల్లోని రోగులతో మాట్లాడి ఆరోగ్య సేవలు, సదుపాయాలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆస్పత్రిలో ప్రతి విభాగంలోనూ పారిశుద్ధ్య చర్యలు బాగున్నాయని కితాబిచ్చారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ మమతారాణి, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి

చౌడేపల్లె: సహకార సంఘ బ్యాంకు ఉద్యోగులు సమస్యల సాధన కోసం ఈనెల 9న బుధవారం తలపెట్టిన దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సహకార కేంద్ర బ్యాంకు ఉద్యోగుల యూనియన్ రాష్ట్ర కార్యదర్శి బ్యాంకు రెడ్డెప్ప ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. కేంద్రం తీసుకువచ్చిన 4 కార్మిక కోడ్లను, ఆదాయపు పన్ను చట్టం సెక్షన్‌లోని 80పి, 194 యన్‌లను రద్దు చేయాలన్నారు.

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పలమనేరు, కుప్పం : 93981 01870
పుంగనూరు : 96524 21441